TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

“నిజాయితీ” ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 61 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్. సోమవారం 19 జనవరి 2026 వెల 4:00

### పేదల కోసం సంక్షేమ పథకాలు తెచ్చిన ఎన్‌టిఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి

# ప్రజా పాలనకు ఆదర్శం

**ఖమ్మం, జనవరి 18 (నిజాయితీ) :**
ఎన్‌టీఆర్ – తెలుగు వారి ఆత్మగౌరవం కోసం నిష్టతో పనిచేసిన వ్యక్తి. పేదల కోసం ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం పతకం ప్రవేశపెట్టారు. దాని కొనసాగింపుగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తవమ్ కుమార్ రెడ్డి 3 కోట్ల 17 లక్షల మందికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందజేయడానికి సిద్ధపడ్డారు. ఆనాడు గత ప్రభుత్వంలో రేషన్ కార్డు కావాలంటే ఎవరైనా చస్తే వాళ్ళ స్థానంలో వచ్చే పరిస్థితి ఉండేది. కానీ నేటి మన ప్రజా ప్రభుత్వంలో లక్షలాది మందికి రేషన్ కార్డు అందించి సన్నబియ్యం సరఫరా చేయడానికి 100 శాతం ప్రయత్నం జరుగుతుంది. రైతులకు ఉచిత కరెంట్ అందించాలని 2004లో మొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కాలిపోతున్న మోటర్లను, పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లను సరిదిద్దాలని రైతులకు ఉచిత కరెంట్ పైన మొదటి సంతకం చేసి ఆదర్శప్రాయ వ్యక్తి వైఎస్ఆర్ 13 వందల కోట్ల రైతుల రుణాలను బకాయిలను రద్దు చేయడంతోపాటు వేలాది రైతులపైన ఉన్న కేసులను రద్దు చేసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి. ఆయన స్ఫూర్తిగా 7 గంటల ఉచిత కరెంటు స్థానంలో 24 గంటల రైతులకు ఉచిత కరెంటు రైతులకు ఇవ్వడంతో పాటు పేదల కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తును ఇవ్వాలని సంకల్పించిన భట్టి విక్రమార్క నేతృత్వంలోని విద్యుత్ శాఖ ద్వారా 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతున్నది.

2004 నుండి 2014 వరకు గ్రామాల్లో, తండాల్లో గూడాల్లో ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సంకల్పించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 25 లక్షల ఇందిరమ్మ ఇల్లను యూపిఏ ప్రభుత్వం ద్వారా సోనియా గాంధి ఆశీస్సులతో ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం ఊరించిన డబుల్ బెడ్‌రూవమ్ కాంగ్రెస్ ఇండ్ల కళ కలగానే మిగిలిపోయింది. కానీ ప్రజాపాలన ప్రభుత్వం అధికారం చేపట్టగానే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శాఖలో గృహనిర్మాణ శాఖను పునరుద్దరించి ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇండ్లు మొదటి సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ప్రతి పేదవాడికి 5లక్షల రూపాయలను ప్రభుత్వం నుండి అందివ్వడం జరుగుతున్నది. ఈ సథకాన్ని ముందుగా ఖమ్మం జిల్లాలోనే భద్రాద్రి రాముల వారి సాక్షిగా ప్రారంభించడం జరిగింది. మళ్లీ ఏప్రిల్ తర్వాత 2వ విడత ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేయబోతున్నాము. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కూడా ఇందిరమ్మ ఇచ్చే భాధ్యత మన ప్రజాపాలన ప్రభుత్వం తీసుకుంటుంది. కెసిఆర్ చేతికి 20లక్షల కోట్ల రూపాయలు వచ్చినయ్,



అవెక్కడ పోయినవో తెలియదు. ఆయన అనుకుంటే 20 లక్షల మంది పేదలకు 10 ఏళ్ళల్లో ఆయన కట్టినా అవకాశం ఉండింది. కానీ ఆయన డబుల్ బెడ్‌రూవమ్ ఇండ్ల పేరు మీద మభ్య పెట్టడంతోనే సరిపోయింది.

పేదలకోసం తాపత్రయంలో సంక్షేమ పథకాలను తీసుకుని వచ్చిన ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఎక్కడ ఏ పార్టీలో ఉన్నా వాళ్ళకున్న నిబద్దతను మనం ఆదర్శంగా తీసుకుని వాళ్ళ పథకాలను వినూత్నంగా కొనసాగిస్తున్నాను. మన ప్రజాపాలన చేపడుతున్న సంక్షేమ పథకాలకు మంత్రిమండలి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు.

సింగరేణిలో కుంబకోణం జరిగిందని ఒక నిరాధార ప్రచారం మొదలు పెట్టారు. ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో అవకతవకలకు తావులేదు. కోల్ మైనింగ్ టెండర్ల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా నికాసుగా నిజమైన అనుభవం ఉన్నవాళ్లకే ఇస్తుంది తప్ప అనా పైస వంతు అవినీతికి తావు ఇవ్వము. కాబట్టి మా మంత్రులను అనవసరంగా నిరాధరంగా బదునాము చేయకండి. వార్తలు వ్రాసే ముందు నాతో వివరణ తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

1130 గ్రామ పంచాయతీల్లో 790 గెలిపించి 71 శాతం ఫలితాలు ఇచ్చిన ఖమ్మం జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మనస్ఫూర్తిగా

2 పేజీలో

## రేవంత్‌కు దిమ్మ తిరిగే బదులిస్తాం

### – హరీశ్ రావు

**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
ఖమ్మం సభలో బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సీరియస్ అయ్యారు. రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర అంటూ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. “అడుగడుగునా వెన్నుపోట్లు, అనుక్షణం అబద్ధాలు.. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్. చంద్రబాబు తరపున నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఓటుకు నోటు దొంగ రేవంత్. ఎన్‌టిఆర్ ద్వేశించిన కాంగ్రెస్‌లో చేరి.. నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి. కాంగ్రెస్ పార్టీ బీజేపీని వ్యతిరేకిస్తూ ఉంటే రేవంత్ మాత్రం బిజేపిని మోస్తున్న టిడిపి పై అభిమానం కురిపించడం వెనుక మతలబు ఏంటి ?. బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. ఆయన రాజకీయం చంద్రబాబు కనుసన్నల్లోనే జరుగుతోంది. బిఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని పిలుపునివ్వడం అంటే శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. బిఆర్ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్‌కు దిమ్మతిరిగేలా బదులిస్తామంటూ“ హరీశ్ రావు రాసుకొచ్చారు.



## నేడు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన,

**నాగర్‌కర్నూల్, జనవరి 18 (నిజాయితీ) :**
నేడు (సోమవారం) జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన,
ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొననున్నారు.
రూ.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
మంత్రి సోమవారం ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నాగర్‌కర్నూలు చేరుకుంటారని తెలిపారు.
ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు పట్టణంలోని యెండబెట్ల వద్ద కేసరి సముద్రం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి,ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, నాగర్‌కర్నూలు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు (రూ.20 కోట్ల విలువైన)శంకుస్థాపనలు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపినారు.
మధ్యాహ్నం 1.30 గంటలకు నాగర్‌కర్నూలు నుండి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం చేసి సాయంత్రం 4.00 గంటలకు అక్కడికి చేరుకుంటారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రి పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రోటోకాల్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులు

# పారంభించిన సీఎం రేవంత్..!

**ఖమ్మం, జనవరి 18 (నిజాయితీ) :**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ఆదివారం అభివృద్ధి పనుల జాతర జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి ఒకే రోజు రూ.362 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సమక్షంలో పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పాలేరు ప్రాంత సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని సీఎం స్పష్టం చేశారు. రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టులు, విద్యార్థుల కోసం విద్యాసంస్థలు, ప్రజల ఆరోగ్యం కోసం ఆసుపత్రుల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా మద్దులపల్లి, కూసుమంచి ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా తమ పాలన సాగుతుందని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.



ఎన్ఎస్‌పీ ఆయకట్టు స్థిరీకరణకు, వరద ముప్పు నుంచి రక్షణకు అత్యంత కీలకమైన మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. దీనికోసం రూ.162.54 కోట్లు కేటాయించారు. అలాగే విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా మద్దులపల్లిలో రూ.108.60 కోట్లతో జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో కూసుమంచిలో రూ.45.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వంద పడకల ఏరియా ఆసుపత్రికి సైతం ఆయన పునాది రాయి వేశారు.
రూ.25 కోట్లతో సకల సౌకర్యాలతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నూతన భవనాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముఖాముఖి నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగావకాశాలు పొందేందుకు జపనీస్, జర్మన్ భాషలు నేర్చుకోవాలని వారికి సూచించారు. జపాన్‌లో వృద్ధుల జనాభా పెరుగుతున్నందున అక్కడ భారతీయ నర్సులకు మంచి డిమాండ్ ఉందని, ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని హామీ ఇచ్చారు. రోగులకు సేవ చేసేటప్పుడు కరుణ, దయ కలిగి ఉండాలని హితవు పలికారు. ఇదే సమయంలో మద్దులపల్లిలో రూ.19 కోట్లతో నిర్మించిన సమీకృత వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను కూడా జాతికి అంకితం చేశారు.

# బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ.. – సీఎ రేవంత్

- కార్పొరేట్ కంపెనీల చేతిలో కీలు బొమ్మగా మారిన మోదీ..
- విభజించు, పాలించు, పేదలను అణగదొక్కు
- మళ్లీ రైతులు, రైతు కూలీలు గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోయే పరిస్థితి
- మల్టీ నేషనల్ కంపెనీలకు మన హక్కులను తాకట్టు పెట్టే ప్రయత్నం




**ఖమ్మం, జనవరి 18 (నిజాయితీ) :**
జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి మళ్లీ మల్టీ నేషనల్ కంపెనీలకు మన హక్కులను తాకట్టు పెట్టు ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు.
బీజేపీపై నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి. బీజేపీకి కొత్త నిర్వచనం చెప్పారాయన. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటీష్ జనతా పార్టీ అని అన్నారు. ఆనాడు బ్రిటీషర్లతో ఎంత ప్రమాదం ఉండెనో.. ఈనాడు బీజేపీతో అంతే ప్రమాదం ఉందన్నారు. విభజించు, పాలించు, పేదలను అణగదొక్కు అని బ్రిటీషర్స్ ఇచ్చిన ఆలోచనతోనే ఈనాడు మనల్ని అణిచివేయాలని బీజేపీ చూస్తోందన్నారు. పేదల కోసం, రైతు కూలీల కోసం, భూమి లేని నిరు పేదల కోసం, యూపీఎ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కలిసి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తెస్తే.. ఈనాడు ఆ పథకాన్ని రద్దు చేశారని మండిపడ్డారు.మళ్లీ వలసలు మొదలవుతాయి..! ఆ చట్టం ద్వారా గ్రామాల నుంచి వలసలు తగ్గాయని, గ్రామాల్లో కూలీలు తమ కూలీని తాము నిర్ణయించే శక్తి ఆ చట్టం ఇచ్చిందని రేవంత్ అన్నారు. అదానీ, అంబానీలకు కూలీలు దొరకడం లేదన్నారు. ప్రజలు వలసలు పోవడం లేదన్నారు. ఇవాళ మోదీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని.. మళ్లీ రైతులు, రైతు కూలీలు, గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోయే పరిస్థితి వచ్చిందని రేవంత్ ఆరోపించారు. పట్టణాలకు వలస పోతే మళ్లీ వెట్టి చాకిరి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.మళ్లీ.. బడా కంపెనీలకు చౌకగా కూలీలు దొరుకుతారు..
ఉపాధి హామీ రద్దుతో అదానీ, అంబానీలకు అగ్గువకు (చౌక) కూలీలు దొరుకుతారని వ్యాఖ్యానించారు. కార్పొరేట్ కంపెనీల చేతిలో కీలు బొమ్మగా మారిన మోదీ.. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి మళ్లీ మల్టీ నేషనల్ కంపెనీలకు మన హక్కులను తాకట్టు పెట్టు ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓటు హక్కును కేంద్రం రద్దు చేస్తోందని రేవంత్ ఆరోపించారు. మోదీ, అమిత్ షా కలిసి వచ్చినా ఖమ్మం జిల్లాలో సర్పంచ్ ను కూడా గెలిపించుకోలేరని అన్నారు. ఖమ్మంలో సీపీఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభలో సీఎం రేవంత్ పాల్గొన్నారు.సీపీఐ శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరం. కమ్యూనిస్టుల కంచుకోట ఖమ్మంలో అద్భుతమైన కార్యక్రమం. దేశంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులను అభినందిస్తున్నా. రాబోయే వందేళ్ళు పేదలు, గిరిజనుల కోసం నిరంతరం పోరాటం చేయాలని, అవసరమైతే తుదిశ్వాస విడుస్తామని కమ్యూనిస్టులు అంటున్నారు. పాశవిక శక్తులను ఓడించడం కోసం పోరాటం చేయాలి. రవి అస్తమించని రాజ్యంలో కమ్యూనిస్టులు పోరాటం చేశారు. పోరాటాల ద్వారానే స్వాతంత్ర్యం వచ్చింది. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ఇందిరా గాంధీ, బూర్గుల రామకృష్ణారావు సీలింగ్ యాక్ట్ తెచ్చి భూములు పంచారు. గడీలలో గుమ్మిలు నింపుతుంటే వారిని చైతన్యం చేస్తే వారికి చట్టాలు చేసింది కాంగ్రెస్ పార్టీ. దళారులు ధరలు నిర్ణయిస్తున్నారని రైతు కూలీ పోరాటాలు చేస్తే చట్టాలు తెచ్చాం. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. నిజాం, రజాకార్లను దిగంతాలకు తరిమిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్రా రాజేశ్వరరావు, నల్లమల్ల గిరిప్రసాద్ పోరాటం చేశారు.బీజేపీ అంటే బ్రిటీష్ పాలన పార్టీ. విభజించి పాలిస్తుంది. పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి మోదీ ప్రభుత్వం తూట్లు పొడిచి నిర్వీర్యం చేయాలని చూస్తోంది. మీ పోరాటాలకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగాన్ని మారుస్తారని రాహుల్ గాంధీ ప్రచారం చేయడంతో బీజేపీ 290 సీట్ల దగ్గర అగిపోయింది. అంబేద్కర్, గాంధీ పేదలకు ఓటు హక్కును కల్పించారు.కలిసి పోరాటం చేద్దాం.. మోదీని గద్దె దింపుదాం..
మూలవాసులైన ఆదివాసీలను ఆధారాలు తీసుకుని రావాలంటున్నారు. పేదల వ్యతిరేక పార్టీ బీజేపీ. ఓటు తొలగిస్తే సంక్షేమ పథకాలు పోతాయి. అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్, కమ్యూనిస్టు ఏకమై దేశంలో దండు కట్టాలి. ఎర్రజెండా సోదరులు పిలవగానే వచ్చా. మీరు పోరాడే వాటిని చట్టం చేస్తాం. మీ త్యాగం ఉంది. నరేంద్ర మోడీ, అమిత్ షా కలిసి వచ్చినా రెండు సర్పంచ్ లు గెలిపించలేరు. మీరు పోరాటం చేయాలి. కలిసి పోరాటం చేద్దాం, మోదీని గద్దె దింపుదాం” అని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


# ప్రజాపాలనకు ఆదర్శం

మొదటి పేజీ తరువాయి :
అభినందనలు తెలుపుతున్నాను. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా విభేదాలను పక్కనపెట్టి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎవరికి బి-ఫామ్ ఇస్తే వారిని గెలిపించి చేపాలి. చిన్న విభేదాలు, భేదాభిప్రాయాలుగా మాకుండా కూర్చొని మాట్లాడుకుని ఏకతాటిపై నడవండి. అదిష్టానం నిర్ణయం ప్రకారం అభ్యర్థులను గెలిపించుకోండి.

బీఆర్ఎస్ పార్టీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయి రకరామారావు వర్ధంతి సందర్భంగా ఆయనను గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ గొప్ప నాయకుడు అని అన్నారు. తెలుగు వాళ్లంటే మదరాసిలు అని పిలుస్తున్న సందర్బంలో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు.

ఆనాడూ పేదవాళ్ల కడుపు నింపాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ రూ. 2 కిలో బియ్యం ప్రవేశపెట్టారని... ఈరోజు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ సారథ్యంలో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు.

అదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్‌ను గోతి తీసి పాతి పెట్టాలని ఎన్టీఆర్, చంద్రబాబు అభిమానులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. “తెలంగాణ రాష్ట్రంలో నందమూరి తారకరామారావు అభిమానులు ఉన్నారు. నారా చంద్రబాబు నాయుడుకు సహచరులు, అనుచరులు ఉన్నారు. తెలంగాణలో టీడీపీ ఉండకూడదని కక్ష గట్టి ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన చంద్రశేఖరరావును, బీఆర్ఎస్‌ను సమూలంగా 100 మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలి... బీఆర్ఎస్ వాళ్లు గద్దెలు దిగాలి, ఊళ్లలో బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలి... అప్పుడే నందమూరి తారకరామారావుకు నిజమైన నివాళులర్పించనవాళ్లం అవుతాం... బీఆర్ఎస్‌ను బొంద పెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది” అని అన్నారు.

పాలేరు నియోజకవర్గ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, సాగునీటి శాఖ మంత్రి, పైరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమఅయ్మల నాగేశ్వర్ రావ్, ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రఘురాంరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు ఎం నరేందర్ రెడ్డి, శాసన సభ్యులు రాందాస్ నాయక్, శాసన సభ్యురాలు మల్లు రాఘమయి, శాసన సభ్యులు కోరం కనకయ్య, శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, శాసన సభ్యులు ఆది నారాయణ, బద్రాచలం శాసన సభ్యులు చర్లం వెంకట్ రావ్, వివిధ కార్పొరేట్ల చైర్మన్‌లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, వివిధ నియోజక వర్గాల్లో ఉన్న పార్టీ నాయకులు, ప్రాణ సమానులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంఘాలను అభివృద్ధి చేయాలి

## - ధరూర్ మండల్ సీసీ రాములు

**గద్వాల, జనవరి 18 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండ లంలోని నెట్టెంపాడు గ్రామంలో సీసీ రాము లు ఆధ్వర్యంలో నెట్టెంపాడు గ్రామంలో దివ్యాంగుల సంఘాలు కొత్త సంఘాలు మూడు మరియు పాత సంఘం ఒకటి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్- కురువ మాబాన్న ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు బి.కే.నర్సింహులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షు రాలు బిసమ్మ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సీనియర్ నాయ కురాలు వడ్ల మంజుల, గ్రామ పెద్దలు దివ్యాంగులు మరియు బికే నర్సింలు అలాగే.. సి సి రాములు రాష్ట్ర నాయకు రాలు మంజుల మాట్లా డుతూ..వికలాం గుల హక్కుల చట్టం 2016 గురించి మాట్లాడడం జరిగింది. మరియు దివ్యాం గు లను కించపరిచిన బాధపెట్టిన మోసం చేసిన కొట్టినా తిట్టినా (92 సెక్షన్) కింద శిక్షతోపాటు జరిమా నాలు కూడా ఉంటా యని తెలియపరిచారు.అనంతరం సంఘాలలో ఉన్న మహిళలకు



గ్రామ సర్పంచు కురువ మాబన్న చేతుల మీదుగా చీరల పంపిణీ చేయడం జరిగింది.

# హనుమాన్ దేవాలయంలో అమావాస్య రోజు వృక్షాలకు ప్రత్యేక పూజలు....

**బిజినపల్లి, జనవరి 18 (నిజాయితి) :** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వ్యవసాయ కళాశాల ముందున్న హనుమాన్ దేవాలయంలో మౌని అమావాస్య సందర్భంగా ఆదివారంనాడు హనుమాన్ దేవాలయ కమిటీ మరియు సభ్యులు భక్తుల సమక్షంలో హనుమాన్ భక్తుడు ఆర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రకృతిలో వెలిసిన బిల్వం, జమ్మి, జిల్లేడు, వేప, ఉసిరి, రాగి, మల్లె ,తులసి మొక్కలకు మిగతా ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే శాస్త్రోక్తంగా ప్రకృతి పూజలు నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తే అన్ని శుభాలు జరుగుతాయని అన్నారు.ప్రకృతిలో మొక్క లేదా వృక్షాలలో సర్వదేవతలు ఇమిడి ఉన్నారని అన్నారు.అనంతరం పరమశివునికి పంచామృత విశేష ద్రవ్య అభిషేకాలు గురుస్వామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఆదివారము ప్రకృతి మొక్కలకు పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఖానాపూర్ ఇంద్ర వెంకట్ రాములు భక్తులకు అన్నప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పూజారి సురేష్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు శేఖర్, వినయ్, యశోద,



కృష్ణవేణి ,నందకిషోర్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో

# అన్నదాన కార్యక్రమం

**గద్వాల, జనవరి 18 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం యందు అన్నదాన కార్యక్రమం ప్రతి అమావాస్య శనివారం రోజున ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే దేవాలయ చైర్మన్ ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్నదా తల నుండి ఇచ్చిన అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేస్తున్నారు . సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌ కర్యం కలగకుండా మరియు అన్ని దానాల కన్నా అన్నదానశీగొప్ప అని భావించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు.అన్నదాత: పుట్ట సవరన్న గద్వాల్ పట్టణ వాస్తవ్యులు



స్వామివారికి ఇచ్చిన మొక్కు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కృష్ణయ్య, పాండు స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగుఖ్యాతి దివ్యతేజం ఎన్టీఆర్

## ఎన్టీఆర్ సేవలను కొనియాడిన వక్తలు

**అల్లూరి సీతరామరాజు జిల్లా, జనవరి 18 (నిజాయితి) :** తెలుగుఖ్యాతిని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత శక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిదే అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండలకేంద్రం లో ఎపిఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఆదివారం తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి ఒక మరువలేని చిరస్థాయి స్వరమని కొనియాడారు. ఆయన అప్పటికే రాజకీయంలో ఎదురులేని శక్తిగా ఉన్న రాజకీయపార్టీలను మట్టికరిపించి తెలుగుదేశంపార్టీ ని స్థాపించి ఆనతికాలంలోనే పసుపు జెండా ను రెప రెపలాడించిన చరిత్ర ఆయనకే సొంతం అన్నారు.

ఆయన కోట్లాది తెలుగు ప్రజలకు “-ఎంటీవోడు , మహిళలకు “అన్నగారు గా పెరుగాంచిన ఘనాపాటి అన్నారు. ఆయన జనవరి 18, 1996న ఆయన మరణించి మూడు దశాబ్దాలు గడిచినా దేశవ్యాప్తముగా ప్రాముఖ్యశీగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజల హృదయాల్లో ఇప్పటికీ మారుమోగుతున్న పేరు ఆయనకే సొంతం అన్నారు.

తెలుగునాట ఎన్టీఆర్ సినిమా అన్న భావనకే ప్రతీకగా మారిపోయారని కొనియాడారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి పాత్రలు వెండితెరపై మరే పాత్ర అయినా సాక్షాత్తు ఆవిష్కరించే తీరు చిరస్మరనీయమన్నారు,ఆయా పాత్రలు తెలుగు ప్రజల సామూహిక సాంస్కృతిక చైతన్యంలో శాశ్వత కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టినట్లు పేర్కొన్నారు.

ఆయన కాలంలో తెలుగు సినిమాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు పరిమితంగానే ఉన్నప్పటికీ, తెలుగు భాష, ఆత్మగౌరవం, గుర్తింపులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లినది ఆయనే అని కొనియాడారు. అలాగే ఎన్‌టీఆర్ చేసిన అప్రతిహాస సాంస్కృతిక ప్రతిపాదనలు మరువ లేనివన్నారు. తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నాటి దాంతో వారికి ప్రత్యేకమైన సాంస్కృతిక మరియు రాజకీయ స్వరం లభించేటట్లు ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు.

ఎన్టీఆర్ కన్నుమూసి ముప్పై ఏళ్ల తరువాత కూడా, ఆయన చేపట్టిన అనేక చిరస్థాయి సంస్కరణలు శాశ్వతముగా అజరామరం మైనవవిగా చరిత్రలో నిలిచి పోయాయన్నారు.

రెండురూపాయలకే కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, కర్ణాలు, మున్సిఫ్‌లు వంటి సామంత గ్రామధ్యవర్తుల వ్యవస్థ రద్దు, ఇంజినీరింగ్ మరియు మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి సామాన్య ప్రవేశ పరీక్షల ప్రవేశపెట్టడం, మండల మరియు జిల్లా పరిషత్ వ్యవస్థల ద్వారా అధికార వికేంద్రీకరణ, దూరప్రాంతాలకు దూరదర్శన్ ప్రసారాల ద్వారా విద్యను చేరువ చేసిన ముందడుగు. సామజిక పింఛన్లు, జీడిమామిడి మొక్కలు పెంపకం,.. ఇలా అనేకం ఆయన ప్రవేశపెట్టిన కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదుగానీ సమాజాన్ని మౌలికంగా మార్చిన విప్లవాత్మక సాధనాలు గొప్ప సంస్కరణలు అని కొనియాడారు.

ఆయన కేవలం ఒక నటుడు ఒక రాజకీయ ధురంధరడు మాత్రమే కాదు, ఆయన ఒక ఉద్యమం, ఒక సాంస్కృతిక పునర్జన్మ, ఒక రాజకీయ మేల్కొలుపని సగర్వముగా తెలుగు ప్రజలు చెప్పుకునే గొప్ప శిఖరమని మహా మహోన్నత శక్తి అని కొనియాడారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజలఆరాధ్యదైవం అని కొనియాడారు. అలాగే ఇటీవల కాలంలో తెదేపా జాతీయ కార్యదర్శి, విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ద్వారా ఉత్తమ కార్యకర్తగా అవార్డు అందుకున్న అద్దేపల్లి చిన్నారావుకి ప్రశంసాపత్రం అందజేశారు

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న రాజవొమ్మంగి సీనియర్ నాయకులు జెట్టి అప్పారావు గారిని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం నింపారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టిలో పెట్టాలని సూచించారు.

కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ ముప్పన దింబ కేశవ, ఎఎంసి డైరెక్టర్ గట్టి మాణిక్యం, నియోజకవర్గతెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి,సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, కె. సత్య సుందరం, విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రపు అప్పారావు, ఎమ్ మోహన్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు



# రేపటి నుంచి పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**బిజినపల్లి, జనవరి 18 (నిజాయితి) :** బిజినేపల్లి మండలం, పాలెం గ్రామంలోని అలువేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి యేట మాఘ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈఏడాది జనవరి 20 నుంచి జనవరి 27వ తేది వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి ఆదివారం తెలిపారు. మొదటి రోజు జనవరి 20న స్వామి వారికి అభిషేకం. కోయిల్ అళ్వార్ తిరుమంజనం, యాగశాల ప్రవేశం, రక్షాబంధనం, హంసవాహన సేవ, రెండవ రోజు 21న నిత్యారాధన, బలిహరణం, ధ్వజారోహణం గరుడ పొంగళి నివేదన, సంతానం లేని వారికీ ప్రసాద వితరణ, హనుమంత వాహన సేవ, నివేదన, పాలెం పూర్వ విద్యార్థుల సేవా సమితి, చైతన్య కల్చరల్ క్లబ్ అధ్వర్యంలో మండల స్థాయి భాగవత పద్య పఠన పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 22న నిత్య పూజ కార్యక్రమాలు, ప్రబంధ పారాయణం, లక్ష పుష్పార్చన, విద్యార్థులకు వేంకటేశ్వర స్వామి సుప్రభాత పోటీలు, గరుడ వాహన సేవ, 23న అలమేలు మంగా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, గజ వాహన సేవ, 24న వేంకటేశ్వర స్వామి భజన మండలిచే జిల్లా స్థాయి భజన పోటీలు, హోమం, పల్లకి సేవ, 25న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, రథ హోమం, రథమునకు కుంభము, రథోత్సవం (తేరు), 26న ఉద్దాల మహోత్సవం ఆరంభం, బలహరణ. అశ్వవాహన సేవ, జనవరి 27న పూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజా అవరోహణం. పుష్పయాగు, శేషవాహన సేవ, పవళింపు సేవ, పండిత సన్మానం. ఉత్సవ పరిసమాప్తితో బ్రహోత్సవాలు ముగించనున్నట్లు తెలిపారు.

## రోగి సహాయకులకు ప్రభుత్వ

# ఆసుపత్రిలో అన్నప్రసాద పంపిణీ

### బూర్గుల నరసింహారావు సేవాతత్పరత



**నాగర్‌కర్నూల్,జనవరి18 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2014 నుండి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగి సహాయకులకు ఒకరోజు అన్న ప్రసాదం నిర్వహిస్తున్నారు. దత్త జయంతి ,కార్తీక పౌర్ణమి, అమావాస్య, పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం, స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మౌని అమావాస్య పురస్కరించుకొని ఆదివారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్, మహతి, అరుణ, సాయి ప్రకాష్, లక్ష్మణ్, యాదగిరి, బాలయ్య, తులసి శర్మ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితి
TGTEL/25/A3750
... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
సోమవారం,
జనవరి 19, 2026


# మూడు మండలాలు.. ముచ్చటగా 10 కోట్లు..

- తిమ్మాపూర్- గూడూరుల మధ్య డబల్ రోడ్డు..
- కేశంపేట మండలం పాటిగడ్డలో వంతెన..
- కొందుర్గు మండలంలో ఆగిర్యాల-కొల్లూరు మధ్య రహదారి
- మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్ నగర్ మీడియా సమావేశంలో ప్రకటన



**షాద్‌నగర్, జనవరి 18 (నిజాయితి) :** షాద్ నగర్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు ముచ్చటగా అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేశారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలంలో తిమ్మాపూర్ నుంచి నానాజీపూర్ మీదుగా గూడూరు వరకు బిటి రోడ్డు ను రూ.5.75 కోట్లతో నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో గ్రామస్తులు ఎప్పటి నుంచి అడుగుతున్న వంతెన నిర్మాణాన్ని 2.25 కోట్లతో చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇక కొందరుకు మండలంలో ఆగిరియాల ఎస్సీ కాలనీ నుంచి కొల్లూరు వరకు రహదారి నిర్మాణానికి రెండు కోట్ల కేటాయించినట్లు వెల్లడించారు. ఎందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలోనే రహదారి నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

**చిత్తశుద్ధితో ప్రగతి..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నియోజకవర్గ ప్రగతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్-గూడూరు మధ్య రహదారిని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగిందన్నారు. కానీ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు గంప మట్టిని కూడా పోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాటి గడ్డ వంతెన కోసం గ్రామస్తులు ఎప్పటినుంచో అడుగుతున్నారని, అందుకే ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు వెంటనే మంజూరు చేయించడం జరిగిందని వెల్లడించారు. కొందురు మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహ యాదవ్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్, పాటిగడ్డ సర్పంచ్ అఖిల్, నిద్ర వెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, రాందాస్ శ్రీరాములు గూడూరు దయానంద్ బాల శౌరి రెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు..

**మున్సిపాలిటీకి ప్రగతి కాంతులు..**
**రూ.2.90 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు..**

మున్సిపాలిటీలకు ప్రగతి వెలుగులు తెచ్చేందుకు రూ.2.90 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో పట్టణంలోని ఒకటవ వార్డులో రూ. 42 లక్షలతో రెండు సిసి రోడ్లు, రెండవ వార్డులో రూ. లక్షతో కాలువ నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మీదుగా సిసి రోడ్డు, 9వ వార్డులో 35 లక్షలతో సిసి రోడ్డు, పదో వార్డులో 15 లక్షలతో మరో సిసి రోడ్డు, 14 18 వార్డుల్లో 31 లక్షలతో రెండు సిసి రోడ్లు, 22వ వార్డులో పది లక్షలతో మరో సిసి రోడ్డు, 27వ వార్డులో ఏడు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి వెంటనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయాలు చేయం.. సత్తా తోనే గెలుస్తాం..**

మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం ఇవ్వమని, నిజాయితీతో గెలుస్తామని, సత్తా చాటుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ మీడియా ప్రతినిధులతో.. ఎన్నికల విషయంలో మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెపుతూ టికెట్ల కేటాయింపు విషయంలో బల ప్రదర్శన చేసే నాయకుల కన్నా, వార్డులో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతను ఇస్తామని వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ పీఠం ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో నమ్మి అధికార పీఠాన్ని ఇచ్చిన వార్డుల అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదని, అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోనే తాము ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ఈ విషయం వార్డుల్లో ఉండే ప్రజలందరికీ తెలుసు అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కచ్చితంగా తమవైపే ఉంటారని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

**ఎవరైనా డబ్బులు అడిగితే నన్ను ప్రశ్నించండి**

మున్సిపాలిటీలో ఎవరైనా ప్రజల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే వారు ఎంతటి వారి అయిన తన దృష్టికి తీసుకురావాలని తనను ప్రశ్నించాలని అలాంటి వాటికి తాను దూరమని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ స్పష్టం చేశారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన ఈ మాటను స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత మున్సిపాలిటీ పాలకులు ఎన్ని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు. ముఖ్యంగా గత పాలకుల మాదిరిగా తమ ప్రభుత్వం హయాంలో ఎవరి ఇండ్లు కూలగొట్టమని, ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయమని, కంకర పోసి కమిషన్లు అడగమని అన్నారు. నిష్పక్షపాతమైన ప్రజా పరిపాలన అందిస్తామని వసూళ్లకు పాల్పడేవారిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిజాయితీగా ప్రజాసేవకు కట్టుబడిన వారికి మాత్రమే కాంగ్రెస్ బిఫార్మ్ ఇస్తామని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆరోగ్య శిబిరం

## మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు,అర్హులకు చికిత్సలు - డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్..

**నాగర్‌కర్నూల్, జనవరి 18 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఈనెల 20 మంగళవారం నాడు మహిళల ఆరోగ్య దినోత్సవ ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు ఆరోగ్యంగా ఉండుటకు వివిధ ప్రాణాంతక వ్యాధుల భారి నుండి తప్పించుకొనుటకు ముందు జాగ్రత్తగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని గది నెంబరు 24లో మంగళవారం నాడు మధ్యాహ్నం12 గంటల వరకు స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ, డాక్టర్ సుప్రియ వారి వైద్య బృందం ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రుతుక్రమ సమస్యలు, గర్భాశయ సమస్యలు, గర్భాశయంలో గడ్డలు, ఫైబ్రాయిడ్స్, సిస్టులు, రక్త హీనత, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు.గతంలో ఉన్న రిపోర్టులు, స్కానింగ్, ఇతర చికిత్స రిపోర్టులు, ఆధార్ కార్డు వెంబడి తెచ్చుకోవాలన్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఆసుపత్రి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి సెల్ నెంబర్ 9014932408లో సంప్రదించాలన్నారు.



## ప్రతి నెలలో ఒక రోజు రోగి సహాయాకులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద పంపిణీ

**నాగర్‌కర్నూల్ పూజారి బూర్గుల నరసింహారావు సేవాతత్పరత**

**నాగర్‌కర్నూల్, జనవరి 18 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్‌కు చెందిన బూర్గుల నరసింహారావు నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2014 నుండి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగి సహాయకులకు ఒకరోజు అన్న ప్రసాదం నిర్వహిస్తున్నారు. దత్త జయంతి ,కార్తీక పౌర్ణమి, అమావాస్య, పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం, స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మౌని అమావాస్య పురస్కరించుకొని ఆదివారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్, మహతి, అరుణ, సాయి ప్రకాష్, లక్ష్మణ్, యాదగిరి, బాలయ్య, తులసి శర్మ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో తెలంగాణ కేబినెట్ భేటీ

- ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు ఆమోదం
- జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై రిటైర్డ్ జడ్జితో కమిషన్




**మేడారం. జనవరి 18 (నిజాయితి) :** మేడారంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం మొదలైంది. తొలిసారిగా సచివాలయం బయట మేడారం వేదికగా మీటింగ్ నిర్వహిస్తున్నారు.కేబినెట్ సమావేశాన్ని మేడారంలో జరపడం ద్వారా జాతరకు రాష్ట్ర సర్కార్ ఇస్తున్న ప్రాధాన్యత తెలియజేస్తుందని మంత్రివర్గం చెప్పింది. మేడారంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం మొదలైంది. తొలిసారిగా సచివాలయం బయట మేడారం వేదికగా మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి రెండో వారంలో నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు మేడారం జాతరను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించిన సంగతి తెలిసిందే. కానీ సెలవుగా ప్రకటించలేదు. అయితే కేబినెట్ సమావేశంలో సెలవు ప్రకటించే దానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అలాగే ములుగు నియోజకవర్గం అభివృద్ధిపై కూడా కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ఇక మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదికకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. కేబినెట్ ఆమోదం తెలపనుంది. ఇక మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పరిశీలించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, ఏఐ టెక్నాలజీ పనితీరును పర్యవేక్షించారు. ఆ తర్వాత మేడారం జాతర భద్రతా ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..తెలంగాణ చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ వెలుపల, మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో జరిగిన జిల్లాల పునర్విభజనపై సమీక్షకు రిటైర్డ్ జడ్జితో కూడిన కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆమోదం తెలిపారు. మేడారం జాతర కోసం శాశ్వత భవనాల నిర్మాణం, జంపన్న వాగుకు నీటి మళ్లింపు.. 2027 గోదావరి పుష్కరాల కోసం భారీ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ములుగులో ఎత్తిపోతల పథకం, మెట్రో ఫేజ్-2 భూసేకరణకు నిధులు కేటాయిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.తెలంగాణ రాజకీయ, పరిపాలనా చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా రాజధాని హైదరాబాద్ వెలుపల.. అది కూడా అడవి బిడ్డల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మ కొలువైన మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం (జనవరి 18, 2026) ములుగు జిల్లా మేడారంలోని హరిత హోటల్ వేదికగా జరిగిన ఈ 27వ క్యాబినెట్ భేటీలో మున్సిపల్ ఎన్నికలు, జిల్లాల పునర్విభజన వంటి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..

రాష్ట్రంలో గడువు ముగిసిన స్థానిక సంస్థల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు మరియు 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఫిబ్రవరి రెండో వారంలోనే ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే వెనకబడిన తరగతుల రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ నివేదిక సమర్పించగా.. జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను ఖరారు చేశారు. మహిళలు, బీసీలకు లాటరీ పద్ధతిలో స్థానాలను కేటాయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక అడుగు..

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనపై గత కొంతకాలంగా సాగుతున్న చర్చకు కేబినెట్ పరిష్కారం చూపింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ కోసం ఒక రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. శాస్త్రీయంగా.. ప్రజల సౌకర్యార్థం జిల్లాల సరిహద్దులను మార్చడం లేదా కొత్త జిల్లాల ఏర్పాటుపై ఈ కమిషన్ అధ్యయనం చేయనుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేడారంతో ఒక భావోద్వేగ అనుబంధం ఉంది. 2023 ఫిబ్రవరి 6న ఇక్కడి నుంచే తాను పాదయాత్ర ప్రారంభించి, నేడు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. మేడారంలో భక్తుల కోసం వంద రోజుల్లోనే రాతి కట్టడాలతో శాశ్వత భవనాలు నిర్మించాలని ఆదేశించారు. రామప్ప మరియు లక్నవరం చెరువుల నుండి పైపులైన్ల ద్వారా జంపన్న వాగుకు నిరంతరం నీరు పారించేలా చర్యలు చేపట్టనున్నారు. 2027లో రానున్న గోదావరి పుష్కరాల కోసం బాసర నుండి భద్రాచలం వరకు 'టెంపుల్ సర్క్యూట్' అభివృద్ధికి ఆమోదం తెలిపారు.సాగునీరు , రవాణా రంగం..

ములుగు జిల్లా రైతాంగానికి మేలు చేసేలా సుమారు రూ.143 కోట్ల వ్యయంతో పొట్లాపూర్ ఎత్తిపోతల పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు సంబంధించి భూసేకరణ కోసం రూ.2,787 కోట్లు కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనివల్ల మెట్రో విస్తరణ పనులు వేగవంతం కానున్నాయి. మంత్రివర్గ సమావేశానికి ముందు ముఖ్యమంత్రి, మంత్రులు మేడారంలో ఏఐ (ఇంx) టెక్నాలజీతో పనిచేస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి జాతర భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. సమ్మక్క-సారలమ్మ గద్దెపై జరిగిన ఈ సమావేశం తెలంగాణ అభివృద్ధి పథంలో ఒక చారిత్రక మలుపుగా నిలవనుంది.

# ఆరోగ్య భారత్ ప్రధాని మోడీ లక్ష్యం - కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
ఆరోగ్య భారత్ ప్రధాని మోడీ లక్ష్యం: కిషన్ రెడ్డి
ఆరోగ్య భారత్‌గా చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్మమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. వారంలో ఒక్క రోజైనా ఆయిల్ వినియోగాన్ని తగ్గించాలన్న సంకల్పంతో ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన 'సైకిల్ ఆన్ సండేస్' కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొంత దూరం సైకిల్ నడిపించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పులు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, వాతావరణంలో మార్పుల కారణంగా అనారోగ్యానికి ఇంకా ఒబెసిటీకి గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

ఒబెసిటి తగ్గించేందుకు ప్రధాని మోడీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఆయిల్ వినియోగం తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారని ఆయన చెప్పారు. మానసిక వత్తిడి కూడా అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని అన్నారు. తమ చిన్న తనంలో మన పనులు మనమే చేసుకునే వాళ్ళమని, ఇప్పుడు పెరిగిన సాంకేతిక వల్ల పని భారం తగ్గడం కూడా అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నదని ఆయన తెలిపారు.

అందుకే ఫిట్ ఇండియా ద్వారా ఆరోగ్య భారత్ కోసం ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. శక్తివంతమైన యువత దేశంలో ఉందనానరు. ఆ యువత ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య భారత్ నిర్మాణం జరుగుతుందని, అప్పుడే శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన యువత దేశానికి సేవ చేసే అవకాశం కలుగుతుందని, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆరోగ్యవంతమైన యువత మేధస్సే దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో దోచుకో దాచుకో పంచుకో అన్నట్లు ఉంది

**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దోచుకో దాచుకో పంచుకో అన్నట్లు ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ జి.జగదీష్‌రెడ్డి విమర్శించారు. గత వారం పది రోజులుగా రాష్ట్ర రాజకీయాల్లో మీడియా రంగంలో చాలా విచిత్రమైన పరిస్థితులు చూస్తున్నామని అన్నారు. దోచుకునే దాంట్లో పంచాయితీలు కనిపిస్తున్నాయని.. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య దోచుకున్న పంచాయతీ నడుస్తుందని ఆరోపించారు. ఈ గొడవ మంత్రి జూపల్లి కృష్ణారావు నుంచి మొదలైందని అన్నారు. రవాణా శాఖ మంత్రి తెలియకుండానే జిఒలు అమలవుతున్నాయని చెప్పారని, మంత్రి కొండా సురేఖ కూతురు స్వయంగా ముఖ్యమంత్రి పైన రెవిన్యూ మంత్రిపైన ఆరోపణలు చేశారని చెప్పారు. మరో మహిళ మంత్రి ఇసుక అక్రమరవాణా చేస్తున్నందుకు ఏకంగా పి.ఎను తొలిగించారని, సినిమా టికెట్ రెట్లు పెంచిన సంగతి తనకు తెలియదు అని మరో మంత్రి బహిరంగ చెప్పారని పేర్కొన్నారు.
తెలంగాణ భవన్‌లో ఆదివారం జగదీష్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్‌రెడ్డి



వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు ఆయనలాగే ప్రగల్భాలు పలికితే తెలంగాణ ప్రజలు పాతరేశారని అన్నారు. చంద్రబాబుకు ఏ గతి అయితే పట్టిందో రేవంత్ రెడ్డికి అదే గతి పడుతుందని పేర్కొన్నారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కావడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. దోచుకున్న డబ్బుల పంచాయతీలు రోజుకొకటి బయటపడుతున్నాయని మండిపడ్డారు. ఆఖరికి ఆ పార్టీ ఎంఎల్ఎలు సైతం ప్రభుత్వం పైన ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక మీడియాలో మంత్రులు, అధికారుల మధ్య వీడియోలు వస్తాయి...మరో మీడియాలో ఇంకో రకమైన వీడియోలు వచ్చాయని అన్నారు. ఒక్క నిమిషం ప్రజల కోసం ఆలోచిస్తున్న దాఖలాలు లేవని, దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు, పంచుకునేందుకు ఒకరీ ఒకరు సహకారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వదిలేసి నిచానికి దిగజారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఒకరి దగ్గరకు వెళ్ళి కాళ్ళు మొక్కారని మండిపడ్డారు. పాత కాంగ్రెస్ నాయకులైన ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

# రిటర్న్ జర్నీలో నరకం.. విజయవాడ-హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్

**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
సంక్రాంతి పండుగ ముగియడంతో వలస జీవులు పల్లె నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. పండుగ జ్ఞాపకాలను మదిలో నింపుకుని పిల్లా పాపలు, కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధి కోసం పరుగులు తీశారు. మూడు రోజుల పాటు సొంతూర్లలో బంధువులు, స్నేహితుల మధ్య సంతోషంగా గడిపిన వారు తిరిగి పయనమయ్యారు. రిటర్న్ జర్నీతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి రద్దీగా మారింది. దీంతో రిటర్న్ జర్నీలో ప్రజలు నరకయాతన పడ్డారు.
ఆదివారం పుష్య బహుళ అమావాస్య అంతేకాదు సంక్రాంతి పండగ తర్వాత మాఘమాసం ముందు వచ్చే మౌనీ అమావాస్య కావడంతో చాలా మంది శనివారం సాయంత్రమే సొంతూళ్ల నుంచి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణమయ్యారు. మరికొందరు అమావాస్య వేళ ప్రయాణాలు మంచిది కాదని జర్నీని సోమవారానికి పోస్ట్ పోన్ చేసుకున్నారు. దీంతో హైదరాబాద్ వచ్చే వాహనాలను అవసరమైన చోట్ల దారి మళ్లిస్తున్నారు అధికారులు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల దగ్గర ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు అధికంగా ఉండటంతో పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖ, గుంటూరు, ఒంగోలు నెల్లూరు నుంచి వచ్చే వాహనదారులు హైదరాబాద్ హైవే పైకి రావడంతో రద్దీ ఎక్కువైంది. రద్దీ ఏ మేరకు పెరిగిందంటే గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం రింగు రోడ్ జంక్షన్ వరకూ దూరం ఉన్న 5 కిలోమీటర్లు ప్రయాణానికి గంటన్నర పట్టింది. అటు చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. వాహనాలకు స్పెషల్ ట్యాగ్స్ ఉన్నా వాహనాలు ఒక్కొక్కటిగా నెమ్మడిగా కదిలాయి. పంతంగి టోల్ ప్లాజా జాతరను తలపించింది. మొత్తంగా కొన్ని గంటలు పట్టే సమయం కూడా వాహనాల రద్దీ నేపథ్యంలో మూడు నాలుగు గంటలు ఆలస్యమవుతుంది.
మొత్తంగా ఆదివారం కాకుండా సోమవారం కూడా జాతీయ రహదారిపై రద్దీ ఉండే అవకాశాలు లేకపోలేదు. దీంతో ప్రజలు రోడ్డుపైనే నరక యాతన అనుభవిస్తున్నారు. ఐదు రోజుల్లో ఇరువైపులా కలిపి మొత్తం 3.04 లక్షల వాహనాల రాకపోకలు సాగించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతంగి టోల్‌ప్లాజా గణాంకాలు చెబుతున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఒక్కవైపే 2.4 లక్షల వాహనాలు వెళ్లినట్లు తెలిసింది. కాగా ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్లు, సిసిటివిలతో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రయాణంలో అత్యవసరమైతే డయల్ 100ను సంప్రదించాలని తెలిపారు. సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు పోలీసుల సూచనలు పాటించి ఓర్పుతో ప్రయాణించాలని చెప్పారు. మరోవైపు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట దగ్గర జాతీయ రహదారిపై కార్ పల్టీ కొట్టింది. సంక్రాంతి పండుగ ముగించుకొని విజయవాడ నుంచి హైదరాబాదు వెళ్తుండగా వాహనం ప్రమాదానికి గురైం ది. ట్రాఫిక్ అధికంగా ఉండడంతో పక్క నుంచి వెళ్లాలనే ప్రయత్నంలో అదుపుతప్పి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి కారు దూసుకుపోయింది ఈ ఘటనలో కారులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. వాహన రద్దీ అధికంగా ఉన్న తరుణంలో సంయమనం పాటించాలని మరోవైపు అధికారులు కోరుతున్నారు.



# మార్పు కోసం మా పార్టీలో చేరండి.. డాక్టర్లకు, మేధావులకు బిజెపి పిలుపు

**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
"సమాజంలో చైతన్యం తేవడంతో పాటు రాజకీయాల్లో సమూలమైన మార్పు కోసం వైద్యులు, ఇంజనీర్లు, మేధావులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో మా పార్టీలో చేరాలి.." అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. డాక్టర్ సాయి చంద్ర నాయకత్వంలో ఆదివారం పలువురు డాక్టర్లు, ఫిజియోథెరపిస్టులు, పారా మెడికల్ నిపుణులు, ఫార్మాస్యూటికల్ రంగంలో పని చేస్తున్న ప్రముఖులు నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరుకోగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ దేశ రాజకీయాల్లో విద్యావంతులు, మేధావులు బిజెపిలో చేరాల్సిన అవశ్యకత ఉందన్నారు. గతంలో రాజకీయాలు అంటే కేవలం డబ్బు ఉన్న వారో, అంగ బలం ఉన్న వారో మాత్రమే వస్తారని అనుకునే వారని, ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. ఇప్పుడు దేశ ప్రజలు బిజెపి సిద్ధాంతాల పట్ల, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులవుతున్నారని ఆయన చెప్పారు.
దేశాన్ని కాపాడగల నాయకుడు ఎవరు?, దేశ సమస్యలను పరిష్కరించగల సత్తా ఉన్న పార్టీ ఏదీ?, దేశ ద్రోహి శక్తులు ఎందుకు పెరుగుతున్నాయి ?, వాటని ఎలా ఎదుర్కొవాలి ? ఈ



ప్రశ్నలన్నీ ప్రతి ఒక్కరిలో మెదులుతున్నాయని అన్నారు. ఇటీవల పలు విశ్వ విద్యాలయాల్లో అఫ్జల్ గురును హీరో చిత్రీకరించడం, దేశ న్యాయ వ్యవస్థను అవమానించడం, జెఎన్‌యూ వంటి సంస్థల్లో కొంత మంది ప్రధాని నరేంద్ర మోడీపై, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అవహేళనకరమైన వ్యాఖ్యలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంకా ఆర్ఎస్ఎస్‌పై ద్వేషపూరితంగా మాట్లాడడం, దేశ విరోధ నినాదాలు వినిపించడం వంటి పరిణామాలతో దేశ ప్రజలు తీవ్రంగా కలవరపడ్డారని ఆయన చెప్పారు. ఈ విధమైన దేశ విరోధి శక్తులను ఎదుర్కొవాలంటే దేశాన్ని ప్రేమించే, సమాజం పట్ల బాధ్యత కలిగిన వారు కూడా సంఘటిత శక్తిగా రాజకీయాల్లోకి రావాల్సిన అవశ్యకత ఉందని రాంచందర్ రావు తెలిపారు. తొండలు వదులుతా?, తోలు తీస్తా? అంటారా? ప్రధాన పార్టీలు ప్రజలకు తమ విధానాలను చూపించలేక, బూతుల రాజకీయాలతోనే కాలం గడుపుతున్నాయని ఆయన విమర్శించారు. ఒకరు ఫ్యాంటులోకి తొండలు వదులుతా, ఫ్యాంటు విప్పుతా అంటే, మరొకరు తోలు తీస్తా అన్నారని ఆయన తెలిపారు. ఈ విధంగా మాట్లాడితే రాజకీయాలు రాబోయే తరానికి తీవ్ర ప్రమాదకరంగా మారుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలు అంటే వ్యక్తిగత దూషణలు కాదు, కొట్టుకోవడం కాదన్నారు. రాజకీయాలకు ఒక గౌరవం ఉండాలి, విలువ ఉండాలన్నారు. ప్రజల సమస్యలపై మట్లాడే పరిపక్వత ఉండాలంటే, మార్పు రావాలంటే విద్యావంతులు, మేధావులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని రాంచందర్ రావు అన్నారు.

# త్వరలో సెట్స్ నోటిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్ సహా వివిధ ప్రవేశ పరీక్షల నోటిఫికేషన్లు ఈ నెలాఖరులో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల కానున్నాయి. ఇప్పటికే వివిధ ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లను నియమించడంతో పాటు పరీక్షల షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజిఎప్‌సెట్ మే 4 నుంచి 11 వరకు ఎప్‌సెట్ పరీక్షలు జరుగనున్నాయి.మే 4,5 తేదీలలో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు, మే 9,10,11 తేదీలలో ఇంజనీరింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే మే 12న ఎడ్‌సెట్, మే 13, 14 తేదీలలో ఐసెట్, మే 15న ఇసెట్, మే 18న లాసెట్, పిజిఎల్‌సెట్, మే 28,31 తేదీలలో పిజిఇసెట్, మే 31 నుంచి జూన్ 3 వరకు పిఇసెట్ పరీక్షలు జరుగనున్నాయి. త్వరలో సెట్ కమిటీలు నిర్వహించి పూర్తి స్థాయి షెడ్యూల్ ప్రకటించన్నారు. ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ అయిన వెంటనే ఎప్‌సెట్ షెడ్యూల్ విడుదల చేయాలని ఇప్పటికే అధికారులు నిర్ణయించారు.

# ఆ కుటుంబాన్ని ఆదుకోండి.. రాహుల్ గాంధీకి కవిత విజ్ఞప్తి



**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
పోలీస్ కస్టడీలో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేశ్ తల్లి గోడు ఆలకించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కోరారు. మీ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణలో దళితులపై జరుగుతున్న దాష్టీకాలపై దృష్టి సారించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచిందని, రోహిత్ వేముల చట్టం తీసుకురావడానికి ఇంకా ఎంత కాలం పడుతుందని అడిగారు. దళితులపై ప్రేమ మాటల్లో కాదు చేతల్లో చూపాలని, వెంటనే రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కర్ల రాజేశ్ కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయండి.. రాజేశ్ లాకప్ డెత్‌కు కారణమైన ఎస్ఐ వెంటనే చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తగిన సూచనలు ఇవ్వాలని రాహుల్‌గాంధీని కోరారు.

# మమ్మల్ని పాత నగరంలో కలుపుతారా?.. ప్రభుత్వంపై ఎంపి కొండా ఫైర్

**హైదరాబాద్, జనవరి 18 (నిజాయితీ) :**
"పాత నగరంలోని చార్మినార్ మున్సిపల్ కార్పొరేషన్ జోన్‌లో రంగారెడ్డి జిల్లాలోని పలు మున్సిపాలిటీలను కలుపుతారా?" అని చేవేళ్ళ నియోజకవర్గం బిజెపి లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పాతనగరంలో పన్నులు కట్టని వారిని, నిజాయితీగా సకాలంలో పన్నులు చెల్లించే వారిని ఒక దగ్గర కలుపుతారా? అని ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పాతనగరంలో ఒక వర్గానికి చెందిన వారు విద్యుత్తు, నీటి బిల్లులు, మున్సిపల్ బిల్లులు చెల్లించరని ఆయన ఆరోపించారు.
రంగారెడ్డి జిల్లాలోని పలు మున్సిపాలిటీలను చార్మినార్ జిహెచ్ఎంసి జోన్‌లో విలీనం చేయడం ద్వారా తాము సకాలంలో చెల్లించే పన్నులతో అభివృద్ధి చేపడతారని ఆయన తెలిపారు. ఏ మాత్రం పన్నులు చెల్లించని పాతనగరంలో విలీనం చేయడానికి ఎవరిని అడిగి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలోని బాలాపూర్, బడంగ్‌పేట్, ఆదిభట్ల, ఇంకా చేవేళ్ళలోని పలు మున్సిపాలిటీలను చార్మినార్



జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదంతా శాస్త్రిపురం, వట్టెపల్లి ఒవైసీ హిల్స్‌లో తీసుకున్న నిర్ణయం అని ఆయన ఆరోపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ అంటేనే ముస్లింలని, ముస్లింలు అంటనే కాంగ్రెస్ అని చెప్పడంతో వారు తలపైకి ఎక్కి కూర్చుంటున్నారని ఆయన విమర్శించారు. విలీనం చేయడం ద్వారా రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులు ఉద్యో గాలు కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హరియానాలోని గుర్‌గావ్ జిల్లా ఒకప్పుడు ధనిక జిల్లాగా ఉండేదని, ఇప్పుడు రంగారెడ్డి జిల్లా ఆ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. దేశంలో రంగారెడ్డి ఇప్పుడు అత్యధిక ధనిక జిల్లాగా ప్రఖ్యాతి చెందిందని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, పార్టీ నాయకుడు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.